"ఆంధ్రప్రభ" ఒకటివ్వూ...." అడిగాను రైల్వేస్టేషన్ బుక్‌షాప్‌లో. న్యూస్‌పేపర్ తీసిఇచ్చాడు అతడు.

బంధువులింటికి పెళ్ళికని బయల్దేరిన నేను ట్రైన్ లేటని తెలియడంతో టైంపాస్ కోసం పేపర్ కొన్నాను. దగ్గర్లోనే ఉన్న బెంచిమీదకు చేరి పేపర్ తెరిచాను. వార్తలన్నీ మామూలే. కొద్దిక్షణాల తర్వాత ఎవరి తాలూకోగాని ఒక తలకాయ నాకూ పేపరుకు అడ్డమొచ్చింది.

# పేపర్ పురాణం

అరిపిరాల సత్యప్రసాద్




తేరుకొని చూద్దును కదా నాకుడివైపు కూర్చొని ఉన్న రుబ్బురోలు లాంటి వ్యక్తి నా మీదుగా పేపర్ మీదకు పడిపోతున్నాడు.

"బాబూ... నిద్రపోతున్నావా...? అడిగాను నేను

"ఛ... ఛ... చదువుతున్నానండీ బాబు..." అన్నాడతను

"నాకు అడ్డంగా తలపెట్టారండీ... నేనెలా చదువుకోను...?" ఆ మాటకు ఎడమవైపు కూర్చున్న వ్యక్తి సమాధానం ఇస్తూ

"ఓహో మీరూ ఈ పేజే చదువుతున్నారా...! నేను పక్క పేజీ అనుకున్నాను. హి...హి... చెవుల్దాకా నవ్వి సర్దుకు కూర్చున్నాడతను. అతను నాకు ఎడమవైపు ఉన్నాడు. నిదానంగా నా భుజం మీదుగా తలచేర్చి పేపర్లోకి చూడటం

మొదలెట్టాడతను.

"అబ్బా.... వీరప్పన్ మళ్ళీ తప్పించుకున్నాడా...? గ్రేట్... ప్చ్ ఈ పోలీసులు లంచాలు మరిగారు...." తనలో తానే అనుకున్నాడు. నేను పేజీ తిప్పాను.

"ఓహో.... మళ్ళీ అజరుద్దీన్ పెళ్ళి చేసుకున్నాడా? బాగానే ఉంది... ఈసారి అందాల పోటీలు... అతను చదివేలోపే పేజీ తిప్పేశాను నేను.

"అబ్బా కొద్దిగా ఆగండిసార్! మాంచి ఇంటరెస్టింగ్ ఐటమ్" అన్నాడతను.

"పేపర్ కొన్నది నువ్వు చదవడానికనుకున్నావా...?" ఈ మాటలన్నది నేను కాదు...! నా కుడివైపు కూర్చునున్న రుబ్బుడు పొత్రం లాంటి వ్యక్తి...! అతనూ నా పేపర్‌లోకే చూస్తున్నాడు. నేనతని వైపు చూడగానే ఒక వెర్రినవ్వు నవ్వాడు... "చూశావా... నీ బదులు నేనన్నాను..." అన్నట్టు.

"నువెవరయ్యా... మధ్యలో..." ఎడమవైపు అతనన్నాడు.

"ఎవరా...? నేను కూడా చదువుతున్నా....! నీలాగా ఏమన్నా గొడవ చేశానా...?" కుడివైపున్నతను.

"నేను గొడవ చేశానా...?" ఎడమవైపు

"లేకపోతే నేనట్రా...?" కుడివైపు

"మాటలు జాగ్రత్త...?" రుబ్బుడురోలు

"లేకపోతే...?" రుబ్బుడుపొత్రం

ఇక అక్కడ్నుంచి లేవకపోతే నాకు ప్రమాదమనిపించి లేచి పరుగెత్తబోయాను. ఇంతలో నా కాళ్ళకి ఓ శాల్తీ అడ్డంపడి బోర్లాపడ్డాను. అక్కడెవడో ముష్టివాడున్నాడు.

"నువ్విక్కడెందుకున్నావురా... కాళ్ళ కింద...?" అడిగాను లేస్తూనే.

"పేపర్లో... సిరంజీవి బొమ్మేసినారు దొరా... సూస్తుండినా... ఇట్ట నువ్వు జర్రున లేస్తవని నా కేమెరుక... హి...హి... బోర్ల పడినావుగదా... హి..." అన్నాడు వాడు నవ్వుతూ.

"చాల్లే నోర్మూయ్..." అని అరుస్తూ అక్కడ్నుంచి కదిలాను నేను. ఈ హడావిడిలో ట్రైన్ కూడా వచ్చేసింది. గబాల్న ఎక్కేసి సీట్లో కూలబడ్డాను.

పేపర్ని బాగ్‌లో దాచాను. చదవాలని మనసు పీకుతుండటంతో బయటకు తీసాను. కొద్దిసేపట్లోనే...

"సార్ చదువుతున్నారా...?" అడిగాడు ఎదురుటాయన.

"అబ్బే... అక్షరాలెన్నో లెక్కబెడుతున్నా..." అన్నాను నేను కోపంగా

"ఆహా... అలా అని కాదూ మెయిన్ చదువుతున్నారు కదా... స్పెషల్ ఇవ్వండి చదివిస్తా..." అడిగాడతను. నేను మొహమాట పడిపోయి ఇచ్చేశాను.

ఇంకొద్దిసేపట్లో పక్కన కూర్చున్నతను పేపరు పట్టుకొని చిన్నగా లాగాడు. నేనతని వైపు చూశాను. ఇవ్వమని బ్రతిమిలాడుతున్నట్లు కళ్ళతోనే సైగ చేశాడతను.

"నేను చదువుతున్నానండీ..."

"అదే లోపలి పేజీ ఇవ్వండి..." అడిగాడతను.

"అట్లా నా కిష్టం ఉండదండి మొత్తం చదివాక మీకే ఇస్తాగా..."

ఫర్లేదండీ... మీరు పై పేజీ చదివే లోపు ఇచ్చేస్తాగా... ఢిల్లీ హెడ్‌లైన్స్..." అంటూ నా సమాధానం రాకుండానే సర్రున లాగేసుకున్నాడతను. ఒళ్ళుమండినా ఏం చెయ్యలేని పరిస్థితిలో ఉండిపోయాను నేను.

కొద్దిసేపు పేపర్లో తలపెట్టి చదువుతూ ఉండిపోయిన నాకు పక్కన కాగితం చింపిన చప్పుడవడంతో తలతిప్పాను. పేపరు తాలుకూ రెండో పేజీ రెండు ముక్కలైఉంది. ఒకటి పక్కనతని చేతిలో మరొకటి అతని ఎదురుగా ఉన్నతని చేతులో ఉన్నాయి.

"సారీ సార్. ఇవ్వమని గట్టిగా లాగాను... అదీ..." నా పక్కనతనికి ఎదురుగా కూర్చున్నాయన చెబుతున్నాడు.

"ఫర్లేదులెండి..." అంటూనే తెలుగు నిఘంటువులోని తిట్లన్నీ తిట్టుకుంటూ మళ్లీ పేపర్‌లోకి వంగిపోయాను. మళ్ళీ అంతలోనే అనుమానం వచ్చింది– 'స్పెషల్' పరిస్థితి కూడా...? తలెత్తి చూసేసరికి ఆయన నిద్రపోతున్నాడు చేతిలో పేపర్ లేదు.

"మాష్టారు... అయ్యా..." అంటూ లేపి "నా పేపరెక్కడ..." అంటూ అడిగాను.

"చాల్లేవయ్యా... అదేమన్నా బంగారమా... దానికోసం బంగారం లాంటి నిద్రపాడుచేశావు... నా వెనకతను అడిగితే ఇచ్చాను... ఆ... హా.. హా...వ్" అంటూ ఆవలించాడు. మరోమూల కూర్చున్న పెద్దమనిషి మెయిన్ పేపర్ కూడా తీసుకున్నాడు.

"మీదేగా ఇంటికెళ్ళాక చదువుకోవచ్చులెండి" అన్నాడు పేపరందుకుంటూ పుండుమీద కారం, ఉప్పు కూడా చల్లినట్లు అనిపించింది. అట్లాగే కొద్దిగంటలు గడిచిపోయాయి. మెల్లగా నిద్రలోకి జారుకున్నాను. గంటసేపు నిద్రపోయి కళ్ళు తెరిచాను. బండి స్టేషన్‌లో ఆగిఉంది.

"ఏ వూరండి...?" అడిగాను నేను.

"తెనాలి..." చెప్పాడొకడు.



నిప్పులేకుండా పొగరాదు. రమ్య విషయంలో నా అనుమానమూ అంతే! తన భార్య శీలం విషయంలో నిక్కచ్చిగా చెప్పాడు శ్యామ్ మామగారితో
ఒక్క క్షణం ఆలోచించి ఆయన ఇలా చెప్పాడు.
పొగమంచు సృష్టించే పొగ వెనుక నిప్పు వుందంటావా?

గోపాలుని రఘుపతి
గుంటూరు

ఏ మోయ్ కిషన్, మీ కన్నా పై స్థాయిలో వున్నాడంటూ పరిచయం చేశావతన్ని అతను చూడబోతే ఓ చిన్న గుమస్తా! ఇదేం చిత్రం ప్రశ్నించాడు రామనాథం కిషన్ని
అవునండీ మేం గ్రౌండ్ ఫ్లోర్‌లో వుంటాం అతను మూడో అంతస్థులో వుంటున్నాడు. భుజాలు ఎగరేసుకుంటూ చెప్పాడు కిషన్

రఘుపతిరావు
గుంటూరు



"దీని తర్వాత...?"

"దుగ్గిరాల.... మీరెక్కడిదాకా...?" అతనడిగాడు. నా దగ్గర మొదట పేపరడిగింది అతనే.

"అక్కడికే... అవును పేపరేది...?"

"చెప్పానుగా వెనకిచ్చానని వెళ్ళి అడుగు ఇస్తారు..." అన్నాడాయన ధీమాగా. బండి కదిలింది. నేను వెళ్ళి వెనకఉన్న వ్యక్తిని అడిగాను. "మీకు పేపరిచ్చారట... ఇస్తారా...?"

"పేపరా...? అదుగో ఆయనకిచ్చాను..." నేను ఆయనవైపు చూశాను. చేతిలో పేపరు లేదు. నా కర్మమైపోయింది. ఆ పేపరు చాలాదూరం వెళ్ళిపోయుంటుందని. అందుకే ఒక్క అంగలో మొదటి వ్యక్తి దగ్గరకు వెళ్ళాను.

"వాళ్ల దగ్గర లేదట... మీరే వెళ్ళి తీసుకు రండి" అన్నాను పంతంగా నాకప్పటికే కసిగా ఉంది. కొద్దిసేపు వాదించి చివరకు స్పెషల్ పేపర్ వెతకడానికి బయల్దేరాడతను. నేను మెయిన్ పేపర్ అన్వేషణలో పడ్డాను.

నా పక్కనతని దగ్గర్నుంచి, అతని పక్కనతనికి, అతని వెనకలేడికి అక్కడ్నుంచి నిల్చునున్న కాలేజీ స్టూడెంట్ దగ్గరకి... అక్కడే ఆగిపోయింది.


"బాబూ పేపరేది..."

"ఇక్కడే ఉండాలే.. " అన్నాడు కిందకు చూస్తూ, నేను సీటుకిందట దూరి వెతుకుతున్నాను. శనక్కాయలమ్మేవాడు వచ్చి నన్ను తట్టుకొని కిందపడ్డాడు. చివరకు పేపరు దొరికింది. సగానికి చినిగిపోయి ఉందది.

"ఏంటి బాబు ఇలా చించేశారు..?" అడిగాను.

"నేనా..? ఏం తిక్కగా ఉందా నా దగ్గరకు అట్లాగే వచ్చింది" అన్నాడతను కోపంగా

"పోని మీకొద్దనుకుంటే ఇట్లగీయ్ పొట్లం గట్టుకుంటా" శనక్కాయలమ్మేవాడన్నాడు. నాకు కసి పెరిగింది. చించిదెవరని అడుగుతూ ఆ స్టూడెంట్ దగ్గర్నుంచి లేడి దగ్గరకు, అక్కడ్నుంచి వెనకతని దగ్గరకు అతని పక్కనతని దగ్గరకు



రాధా: రాజా నిన్ననే కదా ఎటన్నాపారిపోయి పెళ్ళి చేసుకుందామన్నావు. మరి ఈరోజు తీరా తెగించి వస్తే వద్దంటున్నావేం?

రాజా: అదికాదు రాధా నిన్న నీమెడలో బంగారు గొలుసు చేతికి బంగారు గాజులు, వేళ్ళకు ఉంగరాలు ఉన్నాయి. ఇప్పుడవి లేవుకదా అని ఆలోచిస్తున్నాను.

—సి. శ్యామల
అమలాపురం

వచ్చాను. నా వెనకాలే శనక్కాయలోడు కూడా! 'పొట్లం కట్టడానికి పేపరిమ్మంటూ...'

ఆ చివరి వ్యక్తి కూడా అలాగే అన్నాడు. "నా దగ్గరకూ అట్లాగే వచ్చిందిబాబూ..." అంటూ.

"అంటే నేనే చించి ఇచ్చానా..? ఛ కర్మ.." అన్నాను తలపట్టుకొని.

"పోనీ నాకివ్వండి సార్ పొట్లం కట్టుకుంటా" శనక్కాయలు.

"రేయ్ నువ్వు నోరుమూసుకొని పో.. ఇది ఇవ్వనుగాక ఇవ్వను.." అరిచాను నేను. వాడు బెదిరిపోయి వెళ్ళిపోయాడు. నేను రెండో పేజీ కోసం వెతకబోయాను. వెతకగా వెతకగా చివరకు ఆ కంపార్ట్‌మెంట్ చివరి బెర్త్‌పైన చదువుతూ ఉన్నాడొకడు.

"బాబు పేపర్ ఇవ్వవయ్యా.. అడిగాను.

"ఆగవయ్యా.. చదువుతున్నాను కదా. చదివిస్తాలే.. ప్రతి అడ్డమైన వాడికి పేపరర్ కావాల్సిందే.." అన్నాడతను. నేను జుట్టుపీక్కోవాలన్న కోరికను బలవంతంగా అణుచుకున్నాను.

"ఆ పేపర్ నాదే బాబు..." అన్నాను నేను బాధగా.

"అరే.. ఇది మీదేనా..? ఇదుగో తీసుకోండి..అన్నట్టు స్పెషల్ పేపరుంటే ఇవ్వండి చదివిస్తాను.." అన్నాడువాడు.

"ఇవ్వను... చచ్చినా ఇవ్వను.. గట్టిగా అరిచి వచ్చేశాను నేను. వాడు తెల్లబోయాడు. తిరిగి నా సీటు దగ్గరకు వచ్చేసరికి మొదటివ్యక్తి కూడా వచ్చేశాడు.

"ఏంటి దొరికిందా..? " అడిగాడు నన్ను.

"ఆ దొరికింది.. ఒకటి నలిగిపోయి ఇంకొకటి చిరిగిపోయి" బాధగా అన్నాను.

"సర్లే నాకు మాత్రం తడిసిపోయి దొరికింది..." అన్నాడు నా చేతికి తడిపేపరు అందిస్తూ.

"తడిసిందా..?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును మరి... ఈ వెనకాయన నుంచి ఎదురాయనికి, అక్కడ్నుంచి పైన బెర్తుమీదకు అక్కడ్నుంచి ఆ చివరకు వెళ్ళింది. పాపం వాళ్ళకి పసిపిల్ల ఉన్నట్టుంది. దానికేం తెలుసు తడిపేసింది" అన్నాడు చల్లగా.

"ఛీ... ఆ మాట ముందే చెప్పొచ్చుగా.. నేనింకా నీళ్ళనుకున్నా.." అంటూ బయటకు విసిరేసాను నేను. అంతే కోపంతో పేపర్‌ని పరా పరా చించేశాను.

"అరే చించేసిన్రా.. నాకిస్తే పొట్లం కట్టుకుంటానన్నాను కదా.." మళ్లీ శనక్కాయలోడు వచ్చాడు. వాణ్ణి కొట్టబోతుంటే నా ఎదురుటాయన ఆపి

"పద.. పద.. దుగ్గిరాల వచ్చేసింది." అన్నాడు తన బాగ్ తీసుకుంటూ.

ఇద్దరం కిందకు దిగాక అన్నా—

"చూడు బాబు... ఇంకెప్పుడూ పేపర్ కొనద్దు.. కొన్నా బయటకు కనపడనీయద్దు.. కనపడిందంటే మళ్ళీ నీకు చేరదు... అందుకే కొన్నా దాన్ని లోపలే దాచుకో... నాలాగా..."

అతను ఓపెన్ చేసిన బాగ్‌లోంచి 'ఆంధ్రప్రభ' పేపర్ నన్ను వెక్కిరిస్తూ కనపడింది. ●

మొదటివాడు: పాపం అతడు మూగవాడు.
రెండవవాడు: నీకెలా తెలుసు?
మొదటివాడు: ఆయనే చెప్పాడు
రెండవవాడు: అదెలా?
మొదటివాడు: వాళ్ళావిడ వల్ల అలా అయ్యాడట

—సిహెచ్. మధుకర్‌రెడ్డి
చొప్పదండి

